19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 07 మార్చి 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 6 :** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల మార్చి 1వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

### విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా
## పరీక్షలకు సన్నద్ధం కావాలి



◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 6 :** విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షల నిమిత్తం ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు వారు మంచిగా పరీక్షలు రాయడానికి జై భావ విజయీభవ అనే పాంప్లెట్ ఆవిష్కరించి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 10,వ తరగతి పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యానికి కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమలు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాలలో కావాల్సిన లైటింగ్ , బాత్రూమ్స్

2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ దే

◆రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోనే కొనసాగుతా

◆మీడియా సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 06 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెక్నికల్ గా తాను ఓడిపోయినప్పటికీ నైతిక విజయం మాత్రం తనదేనని పట్టబద్రులంతా తనకు అండగా నిలిచి ఓట్లు వేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. గురువారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తనకు మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వాదిగా పార్టీలో మరింత చురుకుగా పని చేస్తానని.. పార్టీ పటిష్టతకు అధిష్టానం తనకు ఏ బాధ్యత ఇచ్చిన నిర్వహిస్తానని వెల్లడించారు.. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుందని... పార్టీ ప్రక్షాళనకు తనవంతుగా కృషి చేస్తానని వెల్లడించారు..రాబోయే రోజుల్లో పార్టీ కార్య కర్తలు నాయకులతో కలిసికట్టుగా పని చేసేలా కృషి చేస్తానన్నారు.

చెల్లుబాటు కానీ ఓట్లు 11శాతం 28686 ఓట్లు తన ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.. చెల్లుబాటు కానీ పదివేల ఓట్లు తనకు వచ్చేవేనని వెల్లడించారు.ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా చేసిన విష ప్రచారాన్ని పట్టభద్రులు పట్టించు కోలేదని ఓటర్లు మాత్రం తనకు మద్దతు పలికారని వెల్లడించారు. టెక్నికల్ గా తాను ఓటమిపాలైనా



నైతికంగా తానే విజయం సాధించానని వెల్లడించారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు, అల్ఫోర్స్ కుటుంబ సభ్యులకు సిపిఐ సిపిఎం టీజేఎస్ వివిధ కుల సంఘాల నాయకులకు మరియు ప్రత్యేకంగాధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తనకు అండగా నిలిచిన మంథని శాసన సభ్యులు ఐటీ శాఖ మంత్రికిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు ముందు 42 నియోజక వర్గాల్లో పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలుకు రేపటి నుంచేనా కార్యాచరణ ఉంటుందని అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు.చొప్పదండి వేముల వాడ,సిరిసిల్లలో కాస్త వెనుకబడి ఉన్నా మని పేర్కొన్నారు.చెల్లుబాటు కానీ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారిం చాలని 50శాతం ప్లస్ వన్ ఓటు రాక పోయినా విజేతనుఎలా ప్రకటిం చారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ లో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివే దిక ఇస్తానని పార్టీలో స్తబ్దత నెల కొం దని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచేం దుకు కృషి చేస్తాననిపునరుద్ఘాటించారు.

### ప్రజలకు అందుబాటులోకి ఉంటూ
## సమర్థవంతమైన సేవలు అందించాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

◆కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల / కొడిమ్యాల, మార్చి 6 :** ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

2లో

## పసుపుపై రైతులకు గిట్టుబాటు ధర అందించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

◆మెట్‌పల్లి మార్కెట్ యార్డర్ సందర్శించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 6 :** రైతు పండించిన పసుపుకు గిట్టుబాటు ధర అందించాలని, రైతుకు ఎక్కువ లాభం వచ్చేలా ఎగుమతి చేసి రైతుకు గిట్టుబాటు ధరలు అందేలా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ యార్డును సంబధిత అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్బంగా మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన పసుపు ధాన్యాన్ని నేరుగా వెళ్లి పరిశీలించి పసుపులో పలు రకాల గురించి వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.పసుపు కొనుగోలు ఎలా జరుపుతారు ఎక్కడికి ఎగుమతులు చేస్తున్నారో ఆరా తీసి రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్ని ఎకరాలలో పసుపు పంట వేశారు.ఎంత పంట వచ్చిది.పసుపు క్వింటాల్కు మద్దతు ధర ఎలా వుంది.అని లాభాలు నష్టాల గురించి రైతులను ఆరా తీశారు.ఏ రకంగా పసుపు కొనుగోలు చేస్తున్నారా యాక్షన్ ప్లాన్ వేలంను స్వయంగా పరిశీలించారు.లైసెన్స్ దళారులు, కమీషన్ ఏజెంట్ ఏ రకంగా పసుపు కొనుగోలు చేస్తున్నారు దళారుల నుండి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.పసుపు ఎగుమతులపై ఆరా తీయగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,

2లో

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మానేరు విద్యార్థులకు పతకాలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 6 :** కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్లు విద్యాసంస్థల పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. వెపన్, కటాస్ విభాగాల్లో రాణించిన స్నితిక విక్షు, దిక్షు లు బంగారు, రజత,కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి అభినందించారు.ఆత్మవిశ్వాసానికి, ఆత్మరక్షణకు కరాటే క్రీడ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించినట్లే విద్యలోను రాణించాలన్నారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ సరితారెడ్డి, పీఈటీలు సిలివేరి మహేందర్, జహేద, శిరీష, తిరుపతి, స్వామిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

**- అధ్యక్ష, కార్యదర్శులుగా నిశాంత్, మహేందర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కమిటీ ని గురువారం పెద్దకాల్వల క్యాంపు లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా డి. నిశాంత్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, అసోసియేట్ అధ్యక్షులు గా కృష్ణ, ఉమాపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శరత్, భాను ప్రసాద్, సాగర్ రావు, శ్రవణ్, నరేష్, మసీయొద్దీన్, జాయింట్ సెక్రటరీ లుగా తిరుపతి, మౌనిక, అంజలి, సత్యనారాయణ రెడ్డి, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాజ్ కుమార్, కోశాధికారి గా మారుతి, ప్రచార కార్యదర్శి గా సోనియా, కల్చరల్ కార్యదర్శి గా లలిత, ఈసీ మెంబెర్ లుగా జుహిబ్, కిరణ్ కుమార్, రవి, సతీష్, టి. రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు గాను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిలా బలరాం, అసోసియేట్ అధ్యక్షులు శ్రవణ్, టిఎన్ జి వో జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా లతో సత్కరించారు.

## బాధితున్ని పరామర్శించిన విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 6 :** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి శ్రీధర్ ఇటీవల అనారోగ్యానికిగురికాగాప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 లక్షల 50వేల ఎల్ ఓ సి ఇప్పించగా హైదరాబాద్ నిమ్స్ఆసుపత్రిలో చికిత్సపొంది ఇంటికి వచ్చిన విషయం తెలిసి అడ్లూరి గురువారం ఆయనను పరామర్శించిఆరోగ్య పరిస్థితి గురించి అడిగితెలుసుకున్నారు. జగిత్యాల ప్రముఖ వైద్యులు డి, గురువారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు టి, శైలందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పసుపుపై రైతులకు గిట్టుబాటు ధర అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**బీహార్ వంటి రాష్ట్రాలకు ఎగుమతి అవుతుందని అధికారులు వివరాలు తెలుపగా, అనంతరం మార్కెట్ యార్డ్ ఆఫీసు లో పసుపు అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే చేయాలని ఎలా చేస్తున్నారు స్వయంగా పరిశీలించారు.పసుపు రైతులకు గిట్టుబాటు ధర సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం పట్టణ మున్సిపల్ కార్యాలయాన్ని టౌన్ ప్లానింగ్ ఆఫీస్ ను ఆకస్మిక తనిఖీ చేసి యల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఆరా తీసి వాటిపైన రివ్యూ తీసుకున్నారు.ఇంటి పన్ను 100శాతం వసూలు చేయాలని అధికారులకు సూచించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్, సింగిల్ విండో చైర్మెన్ కోమిరెడ్డి తిరుపతి, మున్సిపల్ కమిషనర్ మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారు



**-మార్చి 8 న కరీంనగర్ ర్యాలీని విజయవంతం చేయండి**

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 6 :**

కాంగ్రెస్ బూటకపు హామీలతో విసుగు చెందిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలనపై విశ్వాసంతో ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలవడంతో తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపూర్ కేంద్రం లో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కూడా ప్రజలకిచ్చిన హామీలు నెరవేరడం లేదని ఆరోపించారు. నిరుద్యోగుల విషయంలో, ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. శాసన మండలి లో ప్రశ్నించే వ్యవస్థను పంపిస్తున్నందుకు ఓటర్ల కు ధన్యవాదములు తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాను చాటాలని కోరారు.ఉత్తర తెలంగాణ పరిధిలో రెండు ఎమ్మెల్సీ లను గెలుచుకొని ప్రభుత్వానికి ప్రత్యాం న్యాయంగా ఏదిగామని అందుకే కార్యకర్తల సత్తాను ప్రభుత్వానికి తెలిసేలా మార్చి 8 న కరీంనగర్ లో నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,ఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఉప్పులేటి జీవన్,కానుగంటి మధుకర్ రెడ్డి,కామెర వెంకటేష్, రామిడి మహేందర్ రెడ్డి, కసాడి సంపత్,సిరిసిల్ల నర్సయ్య,రేగూరి సుగుణాకర్, బండి స్వామి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మహేష్, వీణవంక అంజి, సుతేష్,తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టిలో పడి వ్యక్తి మృతి



**చురకలు, విలేఖరి, బచ్చన్నపేట మార్చ్ 6 :** బచ్చన్నపేట మండలంలోని బీడీ కాలనీలో మహంకాళి బాలచారి (48) తండ్రి యాదగిరి అన్నే వ్యక్తి నివాసం ఉంటున్నాడు, ఈరోజు ఉదయం తన ఇంటి ముందు ఉన్న నీటి తొట్టిలో నీళ్ల కోసం వెళ్ళాలి ప్రమాదవశాత్తు జారీ అందులో పడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని బచ్చనపేట ఎస్సై ఎస్కే హామీది తెలిపారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి



**మొదటి పేజీ తరువాయి...**త్రాగునీరు వంటి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు ప్రోటోకాల్ ప్రకారం తరలించడం జరుగుతుందని, ప్రశ్న పత్రాలు లీక్ కాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ కాకుండా సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని, వేసవి కాలం నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ , మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యా అధికారి రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి




**మొదటి పేజీ తరువాయి...**ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎస్ఐ సందీప్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరుని శివరాత్రి హుండీ ఆదాయం. రూ,1,72,976

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి, 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవం అనంతరం గురువారం హుండీ లెక్కించగా,1లక్ష,72వేల 9వందల76 రూ,ఆదాయంసమ కూరినట్లుఆలయకార్యనిర్వాహ నాధికారి కాంతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది,గోవిందపతి సేవకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు పసుపు రైతులను ఆదుకోవాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 6 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద మార్కుఫెడ్ ద్వారా పసుపు ను15 వేల కనీస మద్దతు ధర కల్పిస్తూ బోనస్ అందజేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు కొత్త ధాం రాజ్ పల్లి గ్రామాల్లోని రైతులను కలిసి మార్చి 11వ తేదీన చేపట్టబోయే మహాధర్న కార్యక్రమం గురించి చర్చించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే సీజన్లో 16 వేల నుండి 18 వేల రూపాయలు వరకు పసుపు ధర పలికిందని ఈ సంవత్సరము ఎనిమిది వేల నుండి పదకొండు వేలు వరకు ధర పలుకుతుంది గత సంవత్సరానికి ఇప్పటికి సగానికి సగం ధర పడిపోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ విధంగా కొనుగోలు చేశారో ఆ విధంగా కొనుగోలు చేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, రైతు ఐక్యవేదిక మండల అధ్యక్షులు డబ్బా రమేష్ రెడ్డి, రైతు నాయకులు కాటి పల్లి గంగా రెడ్డి, తురుక. శ్రీధర్ రెడ్డి, బందేలా మల్లయ్య, కొమ్ముల సంతోష్, కాటిపల్లి ఆదిరెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి, పుంద్ర శ్రీనివాస్, కళ్యాం మహిపాల్,సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎన్టీఆర్, బద్దం కమలాకర్, లింబా రెడ్డి, భూమా రెడ్డి, సత్యనారాయణ, గంగరాజాం, శ్రీనివాస్ రెడ్డి, లచ్చయ్య, గంగా రెడ్డి, వినోద్ రెడ్డి, హరీష్,రాజేందర్ పాల్గొన్నారు.

# డిహెచ్పిఎస్ నూతన కమిటీ నియామకం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 6 :**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామం లో గురువారం దళిత హక్కుల పోరాట సమితి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామశాఖ నూతన అధ్యక్షులు మోదుంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ అంజయ్య, ఉపాధ్యక్షులుగా మోదుంపల్లి లక్ష్మణ్, ఎండపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గా మహంకాళి కిరణ్, మోదం పల్లి నరసయ్య, కోశాధికారిగా ఆరెల్లి కనకయ్యలు ఎన్నికయ్యారు. భూమేశ్వర్ మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగ హక్కులు నేటికీ అందని ద్రాక్ష లాగానే మిగిలాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా దళితులపై అణిచివేతలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు, కులవివక్షత, అంటరానితనం కొన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శనిగరపు ప్రవీణ్,మోదుంపల్లి మల్లయ్య, మల్లారపు నరసయ్య,ఆరేపల్లి మల్లయ్య, ఆరేపల్లి రాజయ్య, మోదుంపల్లి అంజయ్య,దీకొండ రాములు,మల్లారపు చిన్న నరసయ్య,మోదుంపల్లి నరసయ్య, మోదుంపల్లి అంజయ్య,మల్లారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 6 :** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు.గురువారం స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 లో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని 2 వ వార్డు గాజులపేటలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలతో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 -25 ఫీడ్ బ్యాక్ ను చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం జరిగిందని, టిఫిన్ సెంటర్ యజమానులు హెూటల్ యజమానులు సాంబార్ ను చట్నీ ప్లాస్టిక్ లో కట్టించినచో భారీ జరిమానా విధించబడునని తెలిపారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, వార్డులలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, మెప్మా టిఎంసి సోమిడీ శివ, అశోక్, వి నరేష్, ఆర్పీలు భయ్యా పద్మ, దాసరి లహరి ప్రజలు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామ పంతులమ్మ అనారోగ్యంతో మృతి



### -అంత్యక్రియలలో పాల్గొన్న డబ్బ గ్రామస్తులు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బ గ్రామనికీ చెందిన అమ్మ పంతులమ్మ ఆనరోగ్యం తో బుధవారం రాత్రి హైదరాబాద్ వారి కుమారుల ఇంటి వద్ద ఓల్డ్ సఫీ గూధ లో మృతి చెందగ వారి సమాధి కార్యక్రమాలు గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మెట్టుగూడ లోని క్రైస్తవ సమాధుల స్థలంలో వారిని సమాధి కార్యక్రమాలు కుటుంబ సభ్యులు మరియు బందువులు డబ్బా గ్రామ ప్రజల మధ్యలో నిర్వహించారు. 1956 లో డబ్బా గ్రామానికి వచ్చినారు వారి భర్త డబ్బా గ్రామ సిఎస్ఐ చర్చి పాస్టర్గా ఉండగా పంతులమ్మ ఆర్ యం పి గా వైద్య సేవ చేస్తు వచ్చారు. పంతులమ్మ ఎంతో బీదలకు వైద్య సేవలు అలాగే పంతులయ్య ఫాస్టర్ గానే కాకుండా విద్య కూడ అందించారు. ఇలా ఇద్దరు భార్య భర్తలు డబ్బా గ్రామానికి ఎనలేని సేవలు అందించారు. వారి మరణం తలుచుకొని గ్రామ ప్రజలు దుఃఖ సాగరంలో మునిగింది. గ్రామానికి పంతులమ్మ ను గ్రామ దేవత మరియు మాథర్ థెరిస్సా అని అంటుంటారు. అత్యక్రియలలో డబ్బ గ్రామస్తులు దేశెట్టి జివన్ జానశంకర్,నేమురి ఎసురత్నం, నేమురి శ్రీధర్ ,దేశెట్టి కరుణకర్,కంఠం సుదకర్,బోండ్ల రాజేష్, పాస్టర్ బాబురావు తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 6 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గల ఈవీఎం గోడౌన్ ను గురువారం ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు,అదనపు కలెక్టర్ బి.ఎస్లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి గురి అయిన ఫోన్ అప్పగించిన ఎస్ ఐ




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (06) :** ఇటివల దోంగతనానికీ గురి అయిన పోన్ ను బాదితునీకీ ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్ గురువారం అప్పగించారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహింపట్నం మండలం లోని వేముల కుర్తి గ్రామంలోని పౌల్ట్రీ ఫారం పనిచేసే మహమ్మద్ అత్తర్ సిద్దిపేట కి చెందిన వ్యక్తి తను ఉపయోగించే పోన్ ఫిబ్రవరి 19 న ఫోను ఎక్కడో పడిపోయినదని ఫిబ్రవరి 21 రోజున అతడు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇవ్వగా, వెంటనే సిఇఆర్ ఐ పోర్టల్ లో వివరాలను నమోదు చేయడం జరిగింది. అయితే ఆ బాధితుడు పోగొట్టుకున్న తన ఫోనును ట్రేస్ అవుట్ చేసి అతడికి అప్పగించడం జరిగినది. మరియు ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగతనానికి గురి అయిన ఫోన్ వివరాలను సిఇఆర్ ఐ పోర్టల్ లో నమోదు చేస్తే తిరిగి ఆ మొబైల్ ఫోన్ ను పొందే అవకాశం ఉంటుంది, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి, ఎవరికైనా మొబైల్ ఫోన్లు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని ఇబ్రహింపట్నం ఎస్ ఐ పెర్కొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు సంబరాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బాయి లింగ రెడ్డి గారి ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్, మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు సందర్భంగా మండల కేంద్రం లోని కోత్త బస్టాండ్ ప్రాంగణంలో బాణాసంచాను కాల్చి , మిఠాయిలు పంపిణిచేసుకున్నారు. అనతరం మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి మాట్లాడుతు ఈ గెలుపు తో రానున్న స్థానిక సంస్థలలో బీజేపీ పార్టీ విజయం కాయమని నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వం లో అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుంది అన్నారు. ఈకార్యక్రమం లో సుంచు రణధీర్, వెంకటేష్,శ్రీధర్ రెడ్డి,శేఖర్, మహేందర్, రాజారెడ్డి, నరేందర్, దేవన్న,మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి

## -బీజేపీ సీనియర్ నేత డాక్టర్ రఘు చిట్నేని




**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 6 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని బీజేపీ సీనియర్ నేత, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం గురువారం కోరుట్ల పట్టణంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. గతం లోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను అప్పటి కాంగ్రెస్ ప్రతినిధులు అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఆశించిన మేరకు పాలన అందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమమైన మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర కర్మకారాన్ని గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించు కోకుండా గాలికి వదిలేశాయని పేర్కొన్నారు. సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృతంలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అసలైన ప్రణాళికతో ముందుకెళు తున్నామని స్పష్టం చేశారు. అసలు నిజాం షుగర్ ఫ్యాక్టరీలను నాశనం చేసిందే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలని విమర్శించారు. 2013లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చక్కెర కర్మగారాన్ని, ఇక్కడ చేరుకు రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ లేఆఫ్ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తూ చక్కెర కర్మాగార రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అయినప్పటికీ చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అప్పట్లోనే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇక్కడి చెరుకు రైతులు, పసుపు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల నవోదయ విద్య సంస్థను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇక్కడ రెండు యూనిట్లను ఏర్పాటు చేయడానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మొదటి నుంచి కృషి చేశారని గుర్తించారు. ఆయన కృషి మేరకు ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఒకటి, నిజామాబాద్ పార్లమెంటరీ పరిధిలో ఉన్న జక్రాన్ పల్లిలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ఇదంతా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ తీసుకోవడం కారణంగానే సఫలీకృతం అయ్యామని వివరించారు. అయితే నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో ఇటీవల నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందు వచ్చినప్పటికీ అక్కడ ఎమ్మెల్యే అవగాహన లేని కారణంగా తాత్కాలికంగా అక్కడ నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం నిలిచిపోయిందని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిజం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని గత ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడిపిస్తుందని ఆశించిన చెరుకు రైతులకు మాత్రం నిరాశే మిగిలిందని ఆరాపించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల మంది చెరుకు రైతుల ఆవేదనను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పట్టించుకోని ఇదంతా చేస్తూ ఉంటే ఇతర పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదని ఎద్దేవ చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని ఆది నుంచి కాంగ్రెస్,బీఆర్ఎస్‌లు అడ్డుకుంటు న్నాయని ఆరోపించారు.అంతేకాకుండా నవోదయ గురుకుల పాఠశాల ఏర్పాటులో సైతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేశారు. ఆయన చొరవ మేరకు ఇటీవల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో రెండు నవోదయ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కానీ నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అక్కడ అవగాహన లేమితో నిజం షుగర్స్ భూములలో నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి కొంతమేర ప్రయత్నాలు జరిగాయని, అది సఫలీకృతం కాకపోవడంతో నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి మరో సంవత్సరం పడుతుండడంతో ఇక్కడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటు చెరుకు రైతులు, ఇటు విద్యార్థులను మోసం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత పార్టీ నేతలు కళ్ళు తెరిచి అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన సహకారం అందించాలని హితువు పలికారు.

# రైల్వే గూడ్స్ షెడ్‌ను కొత్తపల్లిలో ఏర్పాటు చేశాకనే కరీంనగర్‌లో మూసివేయాలి

## -రైల్వే హ్యాండిలింగ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



**చురకలు విలేకరి,కరీంనగర్, మార్చి 06 :** కరీంనగర్ రైల్వే గూడ్స్ షెడ్ ను ఏప్రిల్ నెలలో కొత్తపల్లిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా, కొత్తపల్లిలో పూర్తిస్థాయిలో షెడ్ ఏర్పాటు చేశాకనే కరీంనగర్లో గూడ్స్ షెడ్ ను క్లోజ్ చేయాలని, దకరీంనగర్ డిస్ట్రిక్ట్ రైల్వే హ్యాండిలింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ, కార్యదర్శి అబ్దుల్ సమద్ నవాబ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా దకరీంనగర్ డిస్ట్రిక్ట్ రైల్వే హ్యాండిలింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని లీగల్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది ఈ.మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ది లక్ష్మీనారాయణ అబ్దుల్ సమద్ నవాబ్ లో మాట్లాడుతూ హెచ్ అండ్ టి కాంట్రాక్టర్స్ ఇబ్బం దులు రైల్వే కి సంబంధించిన 24 గంటల లోడింగ్ అన్ లోడింగ్ హమాలీల కొరత వారి సమస్యలు లారీ యజమానుల వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదికగా ఉపయోగపడ నుంది అని చెప్పారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ మరియు గూడ్స్ షెడ్ ఏప్రిల్ మాసంలో కొత్త పెల్లికి తరలిస్తున్న నేపథ్యంలో కొత్తపల్లిలో గూడ్స్ షెడ్ ల సౌకర్యాలతో ఆధునిక హక్కులతో ప్రారంభించాకనే కరీంనగర్ లో ఉన్న గూడ్స్ షెడ్డును మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఖమ్మం జిల్లాలో ఇదేవిధంగా గూడ్స్ షెడ్యూల్ మరో చోటికి తరలించి కొత్తది ప్రారంభించకుండా పాతది మూసివేస్తే ఖమ్మంలో విపరీతమైనటు వంటి సమస్యలను రైల్వే హైడెల్లింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రారైస్, బాయిల్డ్ రైస్, మక్కలు, ఎరువుల రవాణాకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం రైల్వే శాఖకు, ఎఫ్ సి ఐ అధికారులకు, సివిల్ సప్లై శాఖకు, మార్కెట్ శాఖల అధికార యంత్రాం గానికి త్వరలో తమ సంఘం తరపున వినతి పత్రాలు అందజేస్తామన్నారు. రైతులకు లారీ ఓనర్లకు హమాలీలకు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయగా ఉన్న కరీంనగర్ రైల్వే జంక్షన్ ను రవాణా పరిధిలో పూర్తిస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సౌకర్యాలు కల్పించాలని ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగరావు, కోశాధికారి పోకల రవి, ఉపాధ్యక్షులు తోడుపనూరీ కరుణాకర్, కాచం రవీందర్, చింతకింది శ్రీనివాస్, సయ్యద్ షర్ఫుద్దీన్, సహాయ కార్యదర్శి సురేష్, సయ్యద్ మొయిజుద్దీన్, పోకల సాంబయ్య, గుండేటి వేణు, సభ్యులు సొల్లేటి శంకరయ్య గిరిధర్లాల్ జోడి, రాజేశ్వర్ రెడ్డి, గోలి రవి, కాశిట్టి మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 6 :** యాడికి పోతున్నవే సుజాత జానపద గీతానికి సంబంధించిన పోస్టర్ ను గురువారం జగిత్యాల లోని బాలాజీ థియేటర్ ఆవరణలో ప్రముఖ సీరియల్ నటుడు ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో చిత్రీకరిస్తున్న జానపద గీతాలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని ప్రభాకర్ అన్నారు. సాయి నిహాల్ మ్యూజిక్ ఛానల్ లో విడుదలైన యాడికి పోతున్నవే సుజాత జానపద గీతాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ కూతురు దివిజా ప్రభాకర్, సినీ హీరో అభినవ మణికంఠ, దర్శకుడు ధనరాజ్ లెక్కల, గరుడవేగ అంజి, కళా శ్రీ అధినేత గుండేటి రాజు,ముక్కు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిషేక మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,మార్చి 6 :** శ్రీశ్రీ వామనశ్రమ స్వామీజీ పట్టాభిషేక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వైశ్య గురు సేవాసమితి తెలంగాణ అధ్యక్షులు మైలారపు లింబాద్రి అన్నారు. శ్రీశ్రీ వామనశ్రమ స్వామీజీ 21వ గురు పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమ కరపత్రాలను అదిలాబాద్ పట్టణంలోని వాసవి దేవాలయంలో వైశ్య గురు సేవాసమితి తెలంగాణ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామనశ్రమ స్వామీజీ పట్టాభిషేక మహోత్సవం ప్రతి ఏడాది ఒక ప్రాంతంలో పట్టాభిషేకం జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సంవత్సరం అదిలాబాద్ పట్టణంలో 21వ పట్టాభిషేకం 20 మార్చి 2025 గురువారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనేక రాష్ట్రాల నుండి భక్తులు రానున్నారని, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజేశ్వర్, మహిళా సంఘం సభ్యులు, గురు సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో బీజేపీ సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 6 :** ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమెల్ అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు గురైతే వెంటనే 100కు డైల్ చేయండి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** బెదిరింపులకు గురైతే వెంటనే వంద నంబర్ కు డయల్ చేయాలని షీ టీం ఇన్చార్జీలు అన్నారు.రామగుండం సి.పి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి లోని వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు పెద్దపెల్లి వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 6 :** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో మార్చి 2025 మాసంలో జన్మించిన పెన్షనర్లకు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని 22 మంది పెన్షనర్లకు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సంఘ జిల్లా ప్రతినిధులు శాలువలు, పూల మాలలతో ,మెమోంటో లు అంద జేసీ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.వచ్చే నెల చివరి నాటికి ఉద్యోగ విరమణ చేసిన వారికి టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కృషితో అన్ని బెనిఫిట్స్ అందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్య క్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ, సం యుక్త కార్యదర్శి దిండిగాలవిఠల్, మహిళా నేతలు కరుణ, విజయలక్ష్మి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్,కిషన్ రావు, మురలీధర్, సూర్యనారాయణ రాజు,ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,నారాయణ,దేవేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం ఫ్రెండ్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతు కూరి శ్రీనివాస్ (సాక్షి) ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ) బొల్లవరం విజయానందరావు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి) సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ) మాటేటి కుమార్ (జనం సాక్షి) కోశాధి కారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్) కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్) గువ్వల రమేష్ (వార్త రూరల్) వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం) శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు) కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

## గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



### - బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 06 :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి,మహలక్ష్మి,బొడ్రాయి,సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామం లోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు.శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహోత్స వానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సాహెబ్ హుసేన్,శ్రీధర్ రావు, చుక్కారావు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవిత బీమా కుటుంబాలకు ధీమా

### -ఈడి శ్రీనివాస్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** జీవిత బీమాలు చేసుకుంటే కుటుంబానికి ధీమగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ డి శ్రీనివాసరెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మండలం బొంతకుంట పల్లి కి చెందిన జూపల్లి లింగరావు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో 4 సంవత్సరాల క్రితం పోల్సని సంపత్ రావు ఆధ్వర్యంలో 62000 పాలసీ తీసుకోవడం. ఇటీవల కాలం లో దురదృష్టవ షత్తు ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది.. 4 ఇంస్టాల్మెంట్స్ కట్టినందు కు ఆయన కుటుంబానికి క్లెయిమ్ అమౌంట్ కింద 6,72,000,/- రూపాయల భీమా చెక్ నూ నామిని అయినా వారి సతి మని జూపల్లి వసంత కి గురువారం అందజేయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరుగుతుంది.అదే విధంగా ఈ కార్యక్రమం లో శ్రీరామ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ మరియు ఏజెంట్స్ అయినా గుజ్జు బుచ్చరావు ఎంపీపీ బాలాజీ రావు పోల్సని సంపత్ రావు , మినుపల సాగర్ రావు బండ రాజు దాసరి అనిల్ సూర్య పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రతినిధులు ఏజిఎం అట్లా సురేష్ , బి ఎం సతీష్ చందా బ్రాంచ్ మేనేజర్స్ గుర్రం శివ శివ, హరీష్, పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### -కలెక్టరెట్ వద్ద ఆశాల నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 6 :** జిల్లాలో అత్యాచారానికి గురైన ఆశా ఉద్యోగి బాధితురాలికి న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ ముందు గురువారం ఆశా కార్యకర్తలు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ఒడ్డె లింగాపూర్ ఆశా కార్యకర్తపై అత్యా చారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని పట్టుకుని చట్ట ప్రకారం శిక్షించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాలనుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆశాలు కలెక్టరెట్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. వైద్య సిబ్బంది, డాక్టర్లు స్వాతి లక్ష్మణ్, మాదేషి శిరీషా తదితరులు ఆశాల ఆందోళనకు మద్దతు తెలిపారు.

## మంథని డివిజన్ ఉపాధ్యక్షుడిగా జబ్బార్ ఖాన్ ఎన్నిక పట్ల హర్షం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** కమాన్ పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు ఇరుగు రాళ్ల శ్రీనివాస్.సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు సీనియర్ నాయకులు భోగం పూర్ణాకర్ లు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సీనియర్ సీనియర్ పాత్రికేయుడైన జబ్బర్ ఖాన్ జిల్లాలో మరిన్ని పదవులను అలంకరించాలని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చడంలో ముందుండాలని వారు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం

**-కోట్లాది రూపాయల ధన ప్రవాహంతోనే బిజెపి గెలుపు**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 06 :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని, కేసులకు భయపడే కెసిఆర్ బిజెపికి మద్దతు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆరోపించారు. ఎన్నికల్లో బిజెపి కోట్లాది రూపాయలను వెదజల్లి ధన ప్రవాహంతోనే గెలిచిందని విమర్శించారు.గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి భయపడే బిజెపితో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకొని, లోపల నుంచి మద్దతు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువద్దనే దురుద్దేశంతోనే బీఆర్ఎస్ బిజెపి ఒకటయ్యాయని పేర్కొన్నారు. కేసుల నుంచి బయటపడందుకే కేసీఆర్ కొత్త నాటకం ఆడారని, చేసిన పాపం ఊరికే పోదని చెప్పారు. నరేంద్ర మోడీ ఎక్కడ తమ కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేస్తాడని భయంతోనే కెసిఆర్ బిజెపికి సపోర్ట్ ఇచ్చారని మండిపడ్డారు. బిజెపి నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లాది రూపాయలను విచ్చలవిడిగా వెదజల్లారని ఆరోపించారు. ఆ పార్టీ రోజు రోజుకు ఆదరణ కోల్పోతున్నదని, ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులకు పదేళ్ల కాలంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారు వారికి ఏం న్యాయం చేశారు బిజెపి నేతలు ఆత్మవంచన చేసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి పిట్టకథలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదిస్తున్నారు తప్ప గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయారని మండిపడ్డారు. దమ్ముంటే బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల కాలంలో నిరుద్యోగులకు ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందో వెల్లడించాలని సవాల్ విసిరారు.తమ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 55, వేల ఉద్యోగాలను కల్పించి నిరుద్యోగుల కు అండగా ఉంటున్నదని, నిరుద్యోగుల పక్షపాతిగా తమ ప్రభుత్వం వ్యవహరి స్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి అండగా నిలిచిన నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎంతో కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రులు ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

# 100% ఇంటి పన్నులు వసూలు చేయాలి

**-డి ఎల్ పి ఓ కొమ్మెర సతీష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** కమాన్ పూర్ మండలంలో 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ అన్నారు.మండలంలోని గ్రామపంచాయతీ కమాన్ పూర్ యందు ఆకస్మికంగా పర్యటించి జరుగుచున్న పారిశుధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేయడం జరిగినది. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని ఎస్ డబ్ల్యూ ఎం షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయవలనని మరియు ఇంటి పన్ను వసూలు ఈనెల 12 వరకు 100% పూర్తి చేయవలెనని సూచించారు. పంచాయతీ కార్యదర్శి మొదటి ప్రాధాన్యతగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహనా కలిపించేటాట్లు చేయాలనీ ఆదేశించానారు. మరియు గ్రామ పంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిం చలని ఆదేశించినారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు.ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన చో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు. సమావేశంలో అంబటి శంకర్ ,బచ్చల ప్రసాద్, రాజ్ కుమార్, అమీనా భాను, జంజర్ల అమల, మొలుమూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళాలు అన్ని రంగాలలో రాణించాలి

**-టీజీవో అధ్యక్షులు సమర్సన్ డోర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**

**-మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 06 :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీజీవో అధ్యక్షులు సమర్సన్ మరియు డోర్స్ (డిస్టిక్ ఆఫీసర్స్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల) జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో మహిళలకి అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడారు. మహిళలకి సమానమైన హక్కులతో పాటు ప్రత్యేకమైన చట్టాలను కూడా ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు గృహ హింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టం, నిర్భయ చట్టం, వంటి చట్టాల ద్వారా మహిళలు వారి యొక్క హింసల్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎన్నో శాఖల ద్వారా వారికి సహకారం అందిస్తుందని తెలియజే యడం జరిగింది. మహిళలు ఏ సందర్భంలో నైనా లైంగిక,మానసిక, శారీరక, ఆర్థిక వేధింపులను ఎదుర్కొం టున్నట్లయితే వారికి 181 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వైద్య, న్యాయం, పోలీస్, కౌన్సిలింగ్, షెల్టర్ వంటి సహాయాల్ని అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం ప్రత్యేకమైన రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు, మహిళలు ఆర్థికంగా ముందున్నడంవల్ల కుటుంబం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల దేవి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా,దేవిక సఖి ఇన్చార్జి విజయ, అనుపురం మహిళలు పాల్గొనడం జరిగింది.అలాగే ఈరోజు సఖి ఆధ్వర్యంలో నర్సింగ్ కాలేజీ కేంద్రంలోనూ మహిళలకు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం మహిళా అధికారులకు సిబ్బందికి సన్మానించారు.ఇన్చార్జి సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మిషన్ భగీరథ ఈఈ జానకి, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, డిఆర్ డి ఓ శేషాద్రి, మహిళా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దన్గర్వాడీ పాఠశాల విద్యార్థిని పరామర్శించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 06 :** మంకమ్మతోటలోని దన్గర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరామర్శించారు.కొద్ది రోజుల క్రితం ధన్గర్ వాడి పాఠశాల 8వ తరగతి విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకాడు. దీంతో అతడి కాలి ఎముకలు విరిగాయి. కొద్దిరోజులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందాడు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కరీంనగర్లో మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రఘు వర్ధన్ తో మాట్లాడారు. భయం వీడాలని, బాగా చదువుకోవాలని సూచించారు. అవసరమైన పుస్తకాలు తెప్పిస్తానని చెప్పారు.అనంతరం ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న క్రిటికల్ కేర్ విభాగాన్ని సందర్శించారు.ఈ భాగంలో రోగుల కోసం ఏర్పాటు చేయబోయే సౌకర్యాలు పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎం ఓ డాక్టర్ నవీనా ఉన్నారు.

## వేద విద్య సత్యానికి మార్గదర్శకం

**-ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ**

**-మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**-లోక కళ్యాణార్థం నిర్వహించే మహా కార్యక్రమం**

**-బ్రహ్మశ్రీ నల్లగొండ పురుషోత్తమ శర్మ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** వేద విద్య సత్యానికి మార్గదర్శకంగా నిలుస్తుందని బ్రహ్మశ్రీ వేదమూర్తులు నల్లగొండ పురుషోత్తమ శర్మ తెలిపారు. తెలుగు తెలుస్తుందా గురువారం మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర – సిద్దేశ్వర స్వామి దేవాలయంలో సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నాలగవ రోజు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం 8 గంటల నుండి ఒంటిగంట వరకు గురు వందనము, నిత్య పూజ, గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణము అలాగే సాయంత్రం 5 గంటల నుండి సుహాసినిలచే స్తోత్ర పారాయణము, ప్రదోష పూజ, బ్రహ్మశ్రీ వేదమూర్తులైన నల్లగొండ పురుషోత్తమ శర్మచే ఆధ్యాత్మిక పారాయణము అనంతరము భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం తీర్థ ప్రసాద వ చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేశావధాని ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు.

# ఆయుర్వేద వైద్యం పేరుతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**-రిమాండ్ కు తరలింపు**
**-సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 06 :** కర్ణాటక రాష్ట్రంలోని తాలూకా చిక్కబల్లాపూర్ నగిరెగరే గ్రామంలోని జనతా కాలనీ కి చెందిన అజయ్ ను అరెస్ట్ చేసి గురువారం రిమాండ్ చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ చంద్రాశేఖర్ రెడ్డి మాట్లాడుతూ....కర్ణాటక రాష్ట్రనికి చెందిన అజయ్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో మోటర్ సైకిల్ పై సంచరిస్తూ పలు జిల్లాల్లోని గ్రామాలలోని అనారోగ్యానికి గురైన అమాయకమైన ప్రజల వద్దకు వెళ్లి వారికి ఉన్నటువంటి పక్షవాతం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్తూ ఆయుర్వేద వైద్య చికిత్స చేసి తగ్గిస్తాఅంటూ నమ్మించి ఆయుర్వేద వైద్య కోసం వారివద్ద నుండి పెద్ద మొత్తంలో 10వేల నుండి 50 వేల వరకు డబ్బులు వసూలు చేసి మళ్ళీ వచ్చి వైద్యం చేస్తా అంటూ వెళ్లిపోయేవాడు నమ్మ పలికి అక్కడి నుండి వెళ్లి పోయి అమాయకమైన ప్రజలను మోసం చేస్తుండవాడు.తెలుగు రాష్ట్రాలలో అనంతపూర్,మహబూబ్ నగర్ , నారాయణఖేడ్ ,రంగారెడ్డి ,నిజామాబాద్,కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామాల్లో నిందితుడు సంచరిస్తూ అమాయకమైన ప్రజలను ఆయుర్వేద వైద్యం పేరుతో మోసాలకు



పాల్పడుతుండే వాడు అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణ పరిదిలోని శాత్రాజు పల్లి,ముస్తాబాద్ మండల పరిధిలోని బద్నకల్, వెంకట్రావుపల్లి మరియు గంభీరావుపేట్ మండలం లోని లింగాన్నపేట గ్రామనికి చెందిన కొడిమోజు లక్ష్మి %ఎ/శీ% ప్రభాకర్ వద్దకు తేది: 12-11-2024 రోజున నిందితుడు వెళ్లి ఆమె భర్తకి పక్షపాతం ఉన్నదని తెలుసుకొని ఆమె ఇంటికి వెళ్లి ఆమెకి లేనిపోని మాయ మాటలు చెప్పి నీ భర్తకి పక్షపాతం నయం చేస్తా అని నమ్మించి ఆమె దగ్గర నుండి 20 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని ఆమె వద్ద ఉన్న కొత్త దుబాయి దుప్పటను తీసుకొని మళ్ళీ వస్తా ఇంకా కొన్ని మందులు తెస్తా అని నమ్మించి అక్కడి నుండి వెళ్లి పోయినాడు.ఇలా వివిధ గ్రామాలలోని ప్రజలను నమ్మించి మొత్తం సుమారుగా 5 నుండి 6 లక్షల రూపాయలను మోసం చేసి మళ్ళీ ఈ రోజు ఎవరైనైన మోసం చేయడానికి ఉన్నరా అని గంభీరావుపేటలో తిరుగుచుండా పోలీసు వారు పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసు వారికి అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా తెలంగాణ రాష్టంలో సుమారుగా 50 మందికి పైగా మోసం చేసాడని నిందితుడు ఒప్పుకొనగా నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, పిసి శ్రీనాథ్ లను డిఎస్పీ గారు అభినందించారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై బిజెపి నాయకుల సంబరాలు

**-డప్పు కొట్టి,బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు**
**-రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపుపై కార్యకర్తల్లో నయా జోష్**

**చురకలు విలేఖరి చిగురుమామిడి మార్చి 06 :** కరీంనగర్,అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి ఘన విజయం సాధించడంపట్ల నాయకులు కార్యకర్తల్లో నయా జోష్ నెలకొంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో గురువారం బానసంచ కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు



చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై కార్యకర్తలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి ఆదరించిన చిగురుమామిడి మండల పట్టభద్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ గెలుపులో క్రియాశిలకంగా పనిచేసిన మండల బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా డబ్బులు పంచి ప్రలోభ పెట్టాలని చూసిన కానీ పట్టభద్రులు బీజేపీ పార్టీకే పట్టం కట్టారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాల ను ప్రజలు తిరస్కరించి నరేంద్ర మోడీ పాలనను విశ్వశిస్తున్నారని తెలంగాణలో రానున్నది డబుల్ ఇంజన్ సర్కారేనని వారు స్పష్టం చేశారు.గెలిచిన రెండు ఎమ్మెల్సి ఎన్నికలకు గత నెల రోజులు గా కరీంనగర్ కేంద్రంగా కర్త,కర్మ,క్రియ అన్ని తానై కార్యకర్తలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేసి నూతన ఉత్తేజాన్ని నింపిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్,అచ్చ రవీందర్, గునుకూల మధుసూదన్ రెడ్డి, నాయకులు బుధ్ధర్తి మహేందర్,కంది శంకర్,గర్ధను సతీష్,లొకిని ఆంజనే యులు, పేందోట రఘునాథ్ చారీ, పడాల శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, గొల్లపల్లి సదాచారి,సంధవేణి బాలయ్య, చెరకు రాజయ్య,నక్క రాజేందర్, తులా యిలా వెంకటేష్, పెంద్యాల రాజేందర్, బరిగేలా మోహన్, రాజిరెడ్డి,శ్యమకూర శేఖర్ రెడ్డి, ఆకుల అజయ్,నడిగోట్టు కిరణ్, మామిడి రమేష్,కన్నం శ్రీనివాస్, నిమ్మ రమాకాంత్,గుళ్ళ సంపత్, ఎన్నం సంతోష్,దొంత కరుణాకర్, పొన్నం శ్రీకాంత్,పోలోజు వెంకటస్వామి,మల్లం సతీష్, గుళ్ళ సంతోష్,ఆరేళ్ల శ్రీనివాస్, కానవేణి రజనీకాంత్,బండి సందీప్,సిద్దెంకి అనిల్,కోయాడ నాగర్జున,బొయిని సందీప్, జూపాక రాకేష్,మావురపు శరత్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గొర్రె పొట్టేళ్లను దొంగిలించారని పోలీసులకు పిర్యాదు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 06 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మిర్యాల్కర్ శ్రీకాంత్ మిర్యాలకర్ రాజు మిర్యాల్కర్ ఐలోజీ అనే ఆరే కటిక కులానికి చెందిన వారి ఆరు పొట్టేళ్లు 4వ తేదీ మంగళవారం అపహరణకు గురయ్యాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రెండవ బైపాస్ లో ఓగ్గు మల్లయ్యయాదవ్ గొర్రెలను మేతకు తీసుకొనివెళ్ళాడు.మంగళ వారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆరు గొర్రే పొట్టేళ్లను ఓ ఆటోలోఇద్దరు వ్యక్తులు అపహరించుక పోయారని దీంతో తమకు 60వేల రూపాయల నష్టం వాటిల్లిందని వారి



ని పట్టుకుని కేసు నమోదు చేసి చట్ట రీత్యాచర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్‌కు వారు బుధవారం ఫిర్యాదు చేశారు.అట్టి ఫిర్యాదును స్వీకరించిన ఎల్లారెడ్డిపేట పోలీసులు బైపాస్ రోడ్‌లో వివిధ చోట్ల అమర్చిన సిసి కెమెరాల ఫుటేజ్‌లను గురువారం పరిశీలించి వాటి ఆధారం గా దొంగిలించిన వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేసి అపహరనకు గురైన ఐదు గొర్రె పొట్టేల్లను పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**చికెన్, మటన్ సెంటర్ ను తీసేస్తే దొంగతనం కేసు తీసేస్తాం**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్ లో ఆరే కటికల మటన్ సముదాయం సమీపంలో తాను అద్దెకు తీసుకొని నిర్వహిస్తూ దానిపై ఆధారపడి జీవిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తన చికెన్ మటన్ సెంటర్ ను తీసేస్తే దొంగతనం కేసు తీసేస్తామని ఆరెకటికెలు అంటున్నారని తనపై అక్రమంగా దొంగతనం నింద వేసి కేసు పెట్టారని చికెన్ మటన్ సెంటర్ నిర్వాకుడు జావీద్ విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు.వీధి కుక్కలు 5 గొర్రె పొట్టేళ్లపై దాడి చేసి కరుస్తుండగా వాటిని రక్షించి తన ఇంటికి తీసుకువెళ్లి స్థానిక పోలీసులకు సమాచారము ఇవ్వడం జరిగిందని జావిద్ అంటున్నాడు,

## ఏసిబికి చిక్కిన
# ధర్మపురి మున్సిపల్ కమిషనర్




**-రూ.20వేల లంచం తీసుకుంటుండగా పట్టుబడిన వైనం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల / ధర్మపురి, మార్చి 6 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కందు కూరి శ్రీనివాస్ లంచం తీసుకుంటుం డగా అవినీతి నిరోధక శాఖ అధి కారులకు చిక్కారు.గురువారం మున్సి పల్ కార్యాలయంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పైడిపల్లి మహేష్ 6 నెలల వేతన చెల్లింపుల కోసం రూ.20వేల లంచం డిమాండ్ చేయగా, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పైడిపల్లి మహేష్ ఏసిబి అధికారులకు ఆశ్రయించాడు. దీంతో గురువారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ కు రూ.20వేల లంచం ఇస్తుండగా ఏసిబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు. ఏసిబి డిఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ ధర్మపురి మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గా పైడిపల్లి మహేష్ 6 నెలల వేతనం చెల్లించడానికి కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ రూ.20 వేల లంచం డిమాండ్ చేయగా, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పైడిపల్లి మహేష్ ఏసిబి ఆశ్రయించడానికి, గురువారం లంచం తీసుకుంటుండగా వల పన్ని కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ పట్టుకున్నట్లు తెలిపారు.

## ఎల్లుండి కరీంనగర్‌లో
# బీజేపీ ఎమ్మెల్సీ విజయోత్సవాలు

**-50 వేల మందితో ధూం తడాఖా**
**-కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్న బీజేపీ**
**-ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరుకానున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 6 :** కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయ దుందుబి మోగించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీలో జోష్ నెలకొంది. ఈ నేపథ్యంలో ఎల్లుండి గెలిచిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిలతో కలిసి కరీంనగర్ లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు బీజేపీ సిద్ధమైంది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ర్యాలీలో దాదాపు 50 వేల మంది బీజేపీ కార్యకర్తలు పాల్గొని సంబురాలు నిర్వహించనున్నారు. ఆరోజు(శనివారం) మధ్యాహ్నం 3 గంటలకు కరీంనగర్ లోని వైశ్యా భవన్ నుండి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ వైశ్యాభవన్ వరకు కొనసాగనుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 50 వేల మంది కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొంటారని బీజేపీ అంచనా వేస్తున్నారు. మండలాలు, నియోజకవర్గాల వారీగా ఎంత మంది కార్యకర్తలు హాజరవుతారనే అంశంపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే ర్యాలీలో పాల్గొంటామని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి నుండి కార్యకర్తలు, నాయకుల నుండి పెద్ద ఎత్తున ఫోన్లు వస్తుండటంతో వారికి తగిన ఏర్పాట్లు చేసేందుకు బీజేపీ నాయకత్వం సిద్ధమైంది. మరోవైపు ఎమ్మెల్సీ విజయోత్సవాల నేపథ్యంలో భారీ ఎత్తున డప్పులు, వాయిద్యాలు, డీజే వంటి కార్యక్రమాలతోపాటు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించేందుకు కార్యకర్తలు సిద్ధమయ్యారు. ఇక ర్యాలీ విషయానికొస్తే....వైశ్యాభవన్ నుండి ప్రారంభమై టవర్ సర్కిల్, పోస్టాఫీస్, అమరవీరుల స్థూపం, వన్ టౌన్ నుండి గీతాభవన్ వరకు కొనసాగనుంది.ఈ ర్యాలీకి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కార్యకర్తలు, బీజేపీ అభిమానులు, సానుభూతిపరులంతా తరలిరావాలని బండి సంజయ్ కోరారు.